# నగరంలో పటాకులు పేల్చడంపై నిషేధం

**పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పటాకులు పేల్చడంపై నిషేధాన్ని విధిస్తూ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటాకులు పేల్చడంపై ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే నగరంలో బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దుల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉండడం వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతాసిబ్బంది విధులకు భంగం కలగకుండాచోటు శత్రువుల కదలికలపై దృష్టి మరల్చే అవకాశం ఉన్నందున ప్రజలెవరూ పటాకులు పేల్చవద్దని కోరారు. ప్రత్యేకించి కంటోన్మెంట్ ప్రాంతంలో పటాకులు పేల్చడం వల్ల స్థానికులు భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజల భద్రత, రక్షణ కోసం పటాకులపై నిషేధం విధించినట్లు తెలిపారు. బాణాసంచా శబ్దాలు.. పేలుళ్ల శబ్దాలను పోలి ఉండడంతో ప్రజల్లో అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని, శాంతిభద్రతలు కాపాడడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ నిషేధాజ్ఞలు జారీ చేశారు. బహిరంగప్రదేశాల్లో, సమూహాల వద్ద, వేడుకల్లో కూడా పటాకులు పేల్చడంపై నిషేధం కొనసాగుతుందని, ఎవరైనా పటాకులు పేల్చినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇదే క్రమంలో సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో కూడా పటాకులు పేల్చడంపై నిషేధం విధిస్తున్నట్లు ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయం పరిసరాల్లో డ్రోన్‌లపై..

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసరాల్లో డ్రోన్‌లు ఎగురవేయడంపై నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు.

ఈ ఆంక్షల నేపథ్యంలో శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూ 10కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి రిమోట్ కంట్రోల్ డ్రోన్‌లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ వంటి వాటిని ఎగురవేయడం నిషేధమని సీపీ తెలిపారు. ఈనెల 10నుంచి జూన్ 9వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# స్లీపర్ సెల్స్‌పై ప్రత్యేక నజర్..!

**నగర అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి..**

**పాతనేరస్తుల కదలికలపై నిఘా..**

**ఉగ్ర సంబంధాలు, సానుభూతిపరుల గుర్తింపునకు రంగంలోకి షాడో బృందాలు..**

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): నగర అంతర్గత భద్రతపై ట్రైకమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హై అలర్ట్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే అప్రమత్తమైన నిఘా వ్యవస్థ స్లీపర్ సెల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశాలున్నందున పాతనేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకు యత్నించే దుష్టశక్తులను గుర్తించేందుకు ఇప్పటికే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగినట్లు సమాచారం. అంతే కాకుండా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తప్పుడు సమాచారం చేరవేస్తూ రెచ్చగొట్టడం, భయబ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ప్రకటించిన పోలీసశాఖ ఆ దిశగా సోషల్ మీడియాను ప్రత్యేక బృందాలతో క్షుణ్ణంగా పర్యవేక్షిస్తోంది.

**పాతనేరస్తులపై ప్రత్యేక నజర్..**

గతంలో శాంతిభద్రతల విఘాతానికి పాల్పడిన పాతనేరస్తులు, మతకల్లోహాలకు పాల్పడిన నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులతోపాటు జైలులో ఉన్న ఖైదీలు, జైలు నుంచి విడుదలైన వారిపై సైతం నిఘా వర్గాలు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.

**రంగంలోకి షాడో బృందాలు..**

దేశంలో జరిగిన ఉగ్రదాడులకు సంబంధించిన మూలాలు నగరంలో తేలిన గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ట్రై కమిషనరేట్ పరిధిలో ఉగ్ర సంబంధాలున్నవారు ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు వేట మొదలు పెట్టారు. ఉగ్ర సంబంధాలున్నవారితో పాటు వారి సానుభూతి పరులను గుర్తించేందుకు షాడో బృందాలు రంగంలోకి దింపినట్లు సమాచారం. గత కొంత కాలంగా హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో నగరంలో నెలకొన్న శాంతి సామరస్యాన్ని చూసి ఓర్వలేని ఏవైనా దుష్టశక్తులు నగరంలోకి ప్రవేశించకుండా నిఘా వ్యవస్థలు డేగ కన్ను పెట్టాయి.

**తనిఖీలు ముమ్మరం..**

భద్రతా చర్యల్లో భాగంగా ట్రై పోలీస్ కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దులు, నగర సరిహద్దుల్లో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నగరానికి వచ్చిపోయే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

## సున్నిత ప్రాంతాల వద్ద భారీ బందోబస్తు

మహానగరంలోని సున్నిత, అతి సున్నిత ప్రాంతాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రముఖ ప్రార్థనా మందిరాలు, ఆలయాలు, బహిరంగ ప్రదేశాలు, చారిత్రాత్మకమైన పర్యాటక ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా పెట్టారు. సీసీ కెమెరాలతో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సైబరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో జరుగుతున్న ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో స్టేడియం చుట్టూ కేంద్ర, రాష్ట్ర బలగాలతో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా ఇప్పటికే ఈ పోటీలు జరిగే ప్రాంతంలో డ్రోన్‌లపై నిషేధం విధించిన పోలీసులు తాజాగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూ 10కిలో మీటర్ల దూరం వరకు డ్రోన్‌లపై నిషేధం విధించారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** – భారత ప్రభుత్వ రంగ సంస్థ

**అసెట్ రికవరీ బ్రాంచి, 249/3RT, 1వ అంతస్తు, ఎస్ఆర్‌నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038**

**హైపోతికేషన్ డీడ్ క్రింద బ్యాంకుకు సెక్యూరిటీగా తనఖాపెట్టబడిన వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన**

దిగువ పట్టికలో తెలిపిన విధంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మిగిలిన బకాయిలను రాబట్టుకొనుట కొరకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (56000), సెక్యూర్డ్ క్రెడిటార్‌చే స్వాధీనం చేసుకోబడిన దిగువ వాహనం ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''అక్కడ ఏమున్నదో అదే'' మరియు ''తిరిగి ఆశ్రయించ వీలులేని'' ప్రాతిపదికన **28-05-2025 మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు** విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), బకాయి మొత్తం, వాహనం సంక్షిప్త వివరణ, స్వాధీనత రకం, రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

| రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు/బ్రాంచి | రాబట్టుకొను బకాయిలు (రన్నింగ్ లెడ్జర్+ వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులు) 30.04.2025 నాటికి | వాహనం పూర్తి వివరాలు | స్వాధీనత రకం | రిజర్వు ధర / బయానా | బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు |
|---|---|---|---|---|---|
| 1.యారం అనూషా/ ఈదర ప్రణయ్ A/c. No. 043516520000019 | రూ. 41,51,734.91 కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులు | i. రిజిస్ట్రేషన్ నం.: TS 07 JM 2234<br>ii. రిజిస్ట్రేషన్ సంవత్సరం.: 04/11/2022<br>iii. మ్యానిఫ్యాక్చరింగ్ సంవత్సరం.: 08/2022<br>iv. తయారీదారు.: TOYOTA<br>v. మోడల్.: FORTUNER SIGMA 4 AT<br>vi. కలర్.: BLACK<br>vii. చాసిస్ నం.: MBJBA3FS4008356390822<br>viii. ఇంజెన్ నం.: 1GDA674193<br>ix. ఇందనం.: DIESEL<br>x. మీటర్ రీడింగ్ (ఓడో మీటర్): NA<br>ట్రాన్స్‌మిషన్: Good | భౌతికం | రూ.29,57,000/-<br>రూ. 2,95,700/- | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అస్సెట్ రీకవరి బ్రాంచ్ A/c No: 560001980050000 IFSC: UBIN0556009 |

వేలం తేది, సమయం : 28-05-2025న మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు.
వివరాలకు బ్యాంక్ అధికారిని సంప్రదించండి : CRV క్రిష్ణ కిషోర్, చీఫ్ మేనేజర్, మొబైల్: 9987321173.

- కాగోరు బిడ్డర్లు బిడ్‌ను దాఖలు చేసే ముందు వాహనంను తనిఖీ చేసుకొని, తమకుతాము సంతృప్తి చెందుట బిడ్డర్ల బాధ్యత.
- కాగోరు బిడ్డరు బిడ్ దరఖాస్తుతో పాటు KYC డాక్యుమెంట్లను దాఖలు చేయవలెను.
- వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమగును.
- ఇ-వేలం ముగింపులోగా అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) వేసిన బిడ్డరును గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడును.
- అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా దాని నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారణ చేయబడును.
- గెలుపొందిన బిడ్డరు మిగిలిన మొత్తాన్ని వేలం తేదీ నుండి 15 రోజులలోగా తప్పనిసరిగా చెల్లించాలి, లేనిచో బయానా జప్తు చేసుకోబడును.
- ఏకారణాలు తెలియజేయకుండా వేలంను వాయిదావేయు/రద్దుచేయు లేదా నియమనిబంధనలను మార్పు చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.
- అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు బ్రాంచ్‌ను సంప్రదించండి.

తేది: 08-05-2025, ప్రదేశం: హైదరాబాద్. బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

- **ఇద్దరు యువకుల సజీవదహనం**
- **చికిత్స పొందుతూ మరో యువకుడు మృతి**
- **ఆగిఉన్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొన్న కారు**
- **పెద్దఅంబర్‌పేట సమీపంలోని గండిచెర్వు వద్ద ఘటన**

పెద్దఅంబర్‌పేట, మే 10: అవుట్ రింగ్ రోడ్డుపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుంచి కారు ఢీకొని ఇద్దరు యువకులు సజీవ దహనమయ్యారు. మరో యువకుడు చికిత్స పొందుతూ మృతి చెంచాడు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట సమీపంలోని గండి చెర్వు బ్రిడ్జి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని బహదూర్‌పుర హెచ్‌బీ కాలనీకి చెందిన దీపేశ్ అగర్వాల్ (23) తన స్నేహితులు వీటీసీ విజయ్‌నగర్ కాలనీకి చెందిన సంచయ్ మల్పాని(22), మూసాపేట్‌కు చెందిన ప్రియాన్ష మిట్టల్ (23)తో కలిసి కారులో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత శంషాబాద్ వైపు నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గండి చెర్వు బ్రిడ్జి సమీపంలోకి రాగానే.. ఓఆర్ఆర్‌పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా నోపార్కింగ్ ప్రాంతంలో నిలిపిన బొలేరో గూడ్స్ వాహనాన్ని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొట్టింది. కారు ముందున్న బొలేరో వాహనంలో ఇరుక్కుపోయింది. రెండు వాహనాల్లో మంటలు చెలరేగాయి. కాలిపోతున్న బొలేరో వాహనాన్ని డ్రైవరు ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయగా.. మంటలు మరింత చెలరేగాయి. తోటి వాహనదారులు సహాయక చర్యలు చేపట్టేలోగానే దీపేశ్ అగర్వాల్, సంచయ్ మల్పాని సజీవ దహనం అయ్యారు. తీవ్రంగా కాలిన గాయాలైన ప్రియాన్ష మిట్టల్‌ను అతికష్టంగా బయటకు తీశారు. అంబులెన్స్‌లో నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ తెల్లవారుజామునే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. నోపార్కింగ్ ప్రాంతంలో బొలేరో వాహనం నిలుపడం వల్లే ప్రమాదం జరిగిందని దీపేశ్ అగర్వాల్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. స్నేహితులను కలిసి వస్తానని వెళ్లిన కొడుకు మృత్యువాత పడటంపై దీపేశ్ తండ్రి కన్నీటి పర్యంతమయ్యాడు.



ఓఆర్ఆర్‌పై చెలరేగుతున్న మంటలు

**ఒకరి సాయం.. ముగ్గురికి శాపం**

శుక్రవారం అర్ధరాత్రి తర్వాత పెద్దఅంబర్‌పేట సమీపంలోని గండి చెర్వు బ్రిడ్జి వద్ద ఓఆర్ఆర్‌పై ఓ లారీని గూడ్స్ బొలేరో వాహనం కొద్దిగా ఢీకొట్టింది. దీంతో బొలేరో వాహనం డివైడర్ మధ్యలో ఆగిపోయింది. డివైడర్ మధ్య ఆగిన బొలేరో వాహనాన్ని పక్కకు తప్పించేందుకు పలువురు ప్రయత్నించారు. సహాయక చర్యలను చూసిన మరో బొలేరో వాహనం డ్రైవర్ తన బండిని పక్కన ఆపాడు. సహాయక చర్యల్లో పాలుపంచుకున్నాడు. ఇదే సమయంలో యువకులు దీపేశ్ అగర్వాల్, సంచయ్ మల్పాని, ప్రియాన్ష మిట్టల్ కారులో అతివేగంగా అటుగా వెళ్తున్నట్టు సమాచారం. దగ్గరకు వచ్చాక అకస్మాత్తుగా డివైడర్ మధ్యలో ఉన్న వాహనాన్ని గుర్తించి, ఒక్కసారిగా పక్క లేన్‌లలోకి వెళ్లినట్టు తెలుస్తున్నది. పక్కన ఆగి ఉన్న బొలేరో వాహనాన్ని అతివేగంగా వెనుక నుంచి ఢీకొట్టినట్టు తోటి వాహనదారులు చెబుతున్నారు. ఒకరికి సాయం చేద్దామని డ్రైవర్ ప్రయత్నిస్తే.. అదే ముగ్గురి పాలిట మృత్యుశాపంగా మారినట్టు తెలుస్తున్నది. యువకులు ముగ్గురు వ్యాపారం చేస్తుంటారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

**OLD AGE HOME**



★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

**కపిల్ చిట్స్**

★కపిల్ చిట్స్‌లో 1 లక్ష నుండి 1 కోటి వరకు చిట్స్ కలవు మరియు వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. సంప్ర॥ ఎస్.వెంకటేష్, సెల్: 9705795818, 8074634990. NT-331096

**HOUSE FOR SALE**



★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

**PLOT FOR SALE**



★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365

**PLOT FOR SALE**

★13,499/- కే గ॥ HMDA అప్రూవ్డ్ కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కలెక్టరేట్ TCS ఏరోస్పేస్ దగ్గరలో న్యూ వెంచర్‌లో ప్లాట్లు Bank లోన్ avail. 8309376230. NT-343023

★200 Sq.yards Plot at Virtusa Lifespaces Cynosure, Near BDL, Shankarpalli, 267 Sq.yards at Virtusa Lifespaces Lorna Greens, Shadnagar: 8179464889. NT-336369

**LAND FOR SALE**

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-336494

★LAND FOR SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda, one Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide Green Field Road to upcoming 4th City. Ph: 9618537642. NT-343215

**FLAT FOR SALE**



★2 Bed Room Flat for Sale immediately for Sale 2 Bed Room well full Furnished Flat, 2 Bed Room, Hall, Kichen Flat for Sale, 1312 Sft., North Facing at Vista Castle, NJR & KLR Nagar, Medchal Village, Hyderabad. No Loan, Clear Property, Contact: Nalin Mehta: 9347584510. NT-343025

**LEASE / SALE**

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295. NT-336482

**HOME CARE SERVICE**

★ఈశ్వర్ హోమ్ కేర్ సర్వీసెస్: 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి M/F వర్కర్స్‌ని మీ ఇంటికి పంపగలము. Ph: 8121024199, 9704723300. NT-330874

**INSURANCE**

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

**FINANCIAL SERVICES**

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468. NT-336491-All

**WANTED**



★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

★A Reputed Real Estate Company Requires Female Receptionist with Digital Experience, Marketing Executives work at Madhapur. Good Salary + Incentives & Commission. Ph: 9666639222. NT-343015

**SERVICES REQUIRED**

★Sincere and Dynamic Advocate Services are Required who knows and Argues before Double Bench High Court of Telangana pertaining to Section 22 of Maintenance and Welfare of Senior Citizens Act, 2007 and Section 20 of Telangana Senior Citizens Rules, 2011. If interested Contact: 9581454578. NT-343019

**CHANGE OF NAME**

★I, SIRIMILLA SARITHA RAMKUMAR, W/o. Sri Sirimilla Ramkumar, Resident at H.No. 2-2-123/470, Road No. 18, Sai Reddy Nagar Colony, Beside Pochamma Temple, Machabollaram, Secunderabad-1 500 010, Telangana. Changes My Name from SIRIMILLA SARITHA & S SARITHA to SIRIMILLA SARITHA RAMKUMAR, W/o. Sri Sirimilla Ramkumar for all purposes. NT-2128

★I, DOMMETI SATYAVATHI, W/o. Late Dommeti Venkataratnam, 7-150, Kanchivaripalem, VTC: Penumanchili, PO: Penumanchili, West Godavari (D), Andhra Pradesh-534 123. My Name wrongly mentioned in passport Old Name is SATYAVATHI. Correct Name is DOMMETI SATYAVATHI. NT-336497

★DOMMETI VENKATA LAXMI, W/o. Dommeti Ramakrishna, H.No. 3-4-98/7/3/7, New Narsimha Nagar, Mallapur, Uppal, Medchal-500 076. My Name wrongly mentioned in Passport. My Old Name VENKATA LAKSHMI. Correct Name is DOMMETI VENKATA LAXMI. NT-336497

**LOST**

★I, RAJKUMAR MARK, S/o. MJ Babuji Rao, R/o. 55B, Vahini Nagar, Sikh Village, Sec-bad. I Lost My Passport bearing No. C7051724. If any found, please Call: 7416904393. NT-336368

★I, AJAYA KUMAR, R/o. H.No. 12-1/2, HUDA Colony, Gangaram, Chanda Nagar, Rangareddy District, Telangana, have Lost My Original Passport bearing No. Y4115601, while travelling from Chanda Nagar to Lingampally. If anybody found, please Call: 7893596732. NT-00573

★I, SHOBHA MATHUR, Wife of Late Udai Sain Mathur, Resident of House No. 5-9-1042, Gun Foundry, King Koti, Hyderabad. I have Lost the Original Registered Link Document bearing Document No. 2033 of 1960, Book-I, Volume: 28, Pages 465 & 466, Dated 10-09-1960, Registered at Office of Joint Sub-Registrar, R.O. Hyderabad, pertaining to the Houses bearing Municipal Nos. 5-9-1042 & 5-9-1043, King Kothi Road, Hyderabad, Telangana on 07-05-20205 at about 2 PM, while traveling from Abids to Nampally in Auto. Any person(s) finding the document are requested to return them to the undersigned at the earliest... Finder will be suitably Rewarded Contact No: 9248161939. NT-336498

★I, N.PRATYUSHA, D/o. N.Raju, R/o. Flat No. 405, Iram Fortune, Red Hills, Hyderabad, TG-04, have Changed My Name from N.PRATYUSHA to NAGAMALLA PRATHYUSHA. Henceforth, I shall be known as NAGAMALLA PRATHYUSHA for all purposes. NT-343220

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


# వీర జవాన్‌ల త్యాగం మరువలేనిది..

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

ఎల్బీనగర్, మే 10: పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళీ నాయక్, సచిన్ యాదవ్‌లకు నివాళిగా శనివారం రాత్రి ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియదర్శిని పార్కు నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాల్గొని వీర జవాన్‌లకు ఘన నివాళులర్పించా రు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. యుద్ధభూమిలో ప్రాణత్యాగం చేసిన మురళీనాయక్ కుటుంబానికి పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుటిల యుద్ధనీతి విఫలమవుతున్నదన్నారు. మన త్రివిధ దళాలు దేశ భద్రతను కాపాడడంలో అపారమైన ధైర్యంతో ముందుంటున్నాయని అన్నారు. గత 50 సంవత్సరాల్లో పాకిస్థాన్ మద్దతుతో పనిచేసిన ఉగ్రవాదులు వేలాది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారని అన్నారు. కానీ ప్రస్తుతం దేశ నాయకత్వం మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన నేపథ్యంలో, మన దళాలు మరింత బలంగా స్పందిస్తున్నాయని అన్నారు. దేశ భద్రత విషయంలో అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు ఒకే మాట మీద ఉండటం గర్వకారణమని, మనమందరం త్రివిధ దళాలకు పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్నారు. టర్కీ లాంటి కొన్ని దేశాలు భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా, మన దేశం వారి కుటిల నైతికతకు గట్టి బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ప్రతి పౌరుడికి సరిహద్దుల్లో యుద్ధం చేసే అవకాశం ఉండకపోవచ్చు, కానీ మన సైనికులకు అండగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. దేశ రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న 20 కోట్ల మంది టాక్స్ పేయర్స్ తమ వంతుగా విరాళాలు అందించాలని కోరారు. తమ బాధ్యతగా రూ. 3 లక్షల విరాళాన్ని ఇండియన్ ఆర్మీకి అందిస్తున్నామని, ఈ చెక్కును 2-3 రోజుల్లో పంపించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వర ప్రసాద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తిలక్ రావు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, యువత, తదితరులు పాల్గొన్నారు.



యుద్ధభూమిలో ప్రాణత్యాగం చేసిన మురళీనాయక్, సందీప్ యాదవ్‌లకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తదితరులు

## జొమోటో డెలివరీ బాయ్‌పై దాడి..

బంజారాహిల్స్, మే 10: అకారణంగా జొమోటో డెలివరీ బాయ్‌పై దాడికి పాల్పడిన హోటల్ సిబ్బందిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే..బంజారాహిల్స్ రోడ్ నం.2లో నివాసం ఉంటున్న ప్రభాత్‌కుమార్(33) జొమోటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తుంటాడు. విధి నిర్వహణలో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నం.2లోని పంచకట్టు దోశ హోటల్ లోని సెల్లార్‌కు వెళ్లి ఆర్డర్‌ను డెలివరీ తీసుకున్నాడు. బిల్లును ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు ప్రయత్నిసుండగా నెట్‌వర్క్ ప్రాబ్లమ్ వల్ల కనెక్ట్ కాలేదు. దీంతో బయటకు వెళ్లి డబ్బులు పంపిస్తానంటూ ప్రభాత్‌కుమార్ చెప్పాడు. దీంతో హోటల్ సిబ్బంది ఆగ్రహంతో ప్రభాత్‌కుమార్‌ను చితకబాదారు. ఈ మేరకు బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పనిచేస్తున్న ఇంట్లో చోరీ..

బంజారాహిల్స్,మే 10: పనిచేస్తున్న ఇంట్లో చోరీకి పాల్పడిన పనిమనిషి మీద బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న ఉదయాశ్విని ఇంట్లో ఇటీవల కొత్తగా నీలిమ అనే యువతి పనిమనిషిగా చేరింది. కొంతకాలంగా ఉదయాశ్విని ఇంట్లో నగదుతో పాటు చిన్న చిన్న ఆభరణాలు మాయమవుతున్నాయి. అనుమానంతో ఉతికేందుకు బట్టలు వేస్తున్న సమయంలో రూ.600 నగదు షర్ట్ జేబులో పెట్టింది. బట్టలు ఉతికిన తర్వాత చూడగా డబ్బులు కనిపించలేదు. పనిమనిషిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జింక ప్రత్యక్షం

మేడ్చల్ రూరల్, మే 10 : మేడ్చల్ మండలం, సోమారం గ్రామంలోని పంట పొలాల్లో జింక ప్రత్యక్షమైంది. గ్రామ సమీపంలోని చింతలచెరువు వద్ద ఉన్న పంట పొలాల్లో జింక సంచరిస్తుండగా స్థానిక రైతులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.



# కల్తీకల్లుపై ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం

**ఆల్ఫాజోలం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్**

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): కల్లు ప్రియుల ప్రాణాలకు హాని కలిగించే మత్తు మందుతో తయారు చేసిన కల్తీ కల్లుపై రంగారెడ్డి జిల్లా ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో కల్లులో మత్తు కోసం కలిపే ఆల్ఫాజోలం విక్రయదారులపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో అల్ఫాజోలం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి రూ.6.5లక్షల విలువ చేసే 615గ్రాముల ఆల్ఫాజోలం మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ కథనం ప్రకారం...అత్తాపూర్ ప్రాంతానికి చెందిన శివరాజ్ గౌడ్ గ్రేటర్‌లోని పలు కల్లు కంపౌండ్‌లకు ఆల్ఫాజోలం విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు శనివారం అత్తాపూర్, రాధాకృష్ణానగర్ లోని శివరాజ్‌గౌడ్ నివాసంపై దాడులు జరిపారు. ఈ దాడిలో నిందితుడి ఇంట్లో నుంచి రూ.6.5లక్షల విలువ చేసే 615గ్రాముల అల్ఫాజోలంను స్వాధీనం చేసుకుని, శివరాజ్‌గౌడ్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ మత్తు పదార్థాన్ని పరిసర ప్రాంతాల్లో ఉన్న కల్లు కంపౌండ్‌లకు విక్రయించాలంటూ షాద్‌నగర్‌కు చెందిన వెంకటయ్యగౌడ్ సూచించగా సరఫరా చేసినట్లు పట్టుబడిన నిందితుడు అధికారుల విచారణలో వెల్లడించాడు. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెంకటయ్యగౌడ్‌పై కూడా కేసు నమోదు చేసి, అతడిని అరెస్ట్ చేసేందుకు వేట మొదలు పెట్టారు. ఇదిలా ఉంగా ఆల్ఫాజోలం కేసును ఛేదించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తో పాటు సీఐ సుభాష్‌చంద్ర, ఎస్సైలు వెంకటేశ్, అఖిల్ కుమార్‌ల బృందాన్ని ఆబ్కారీ ఈడీ షానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ కిషన్‌లు అభినందించారు.



స్వాధీనం చేసుకున్న ఆల్ఫాజోలంతో ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు